

# కేన
## ఉపనిషద్

వ్యాఖ్య
సూరపరాజు రాధాకృష్ణమూర్తి

# కేన

## ఉపనిషద్

మూలమంత్రము - పదవిభాగము -
ప్రతిపదార్థము - మంత్రానువాదము

వ్యాఖ్య
సూరపరాజు రాధాకృష్ణమూర్తి

ప్రచురణ
జనని, హైదరాబాదు.

# కేనోపనిషద్

వ్యాఖ్య : **సూరపరాజు రాధాకృష్ణమూర్తి**

ప్రథమ ముద్రణ : ఆగష్టు, 2008

ప్రతులు : 500

ప్రచురణ : జనని, హైదరాబాదు

ప్రతులకు : **డా॥ ఎస్. రమాదేవి**
10-30/5, కౌండిన్యహోమ్స్, గోఖలేనగర్,
రామాంతపూర్, హైదరాబాద్ - 500 013.
ఫోన్ : 9246882498, 27032468

**శివ కామేశ్వరి గ్రంథమాల**
భ్రమరాంబపురం
కృష్ణలంక, విజయవాడ - 520013.
ఫోన్ : 0866 - 6661777

కవర్ డిజైన్ : **శ్రీ ఉదయ శంకర్**
సీనియర్ డిప్యూటీ ఛీఫ్ డిజైనర్, డిజైన్‌డెస్క్,
ది హిందూ, చెన్నై

డిటిపి : **సమంత గ్రాఫిక్స్**
ఎస్.ఆర్.టి. 8,
జవహర్‌నగర్, హైదరాబాద్ - 500 080.
ఫోన్ : 27670198

ముద్రణ : **శ్రీ కళాంజలి గ్రాఫిక్స్**
హైదరాబాద్ - 500 029.
ఫోన్ : 65599831

వెల : 100/- U.S. $ 10.00

# కాకోక్తి

ఉపనిషత్తుగురించి ఏమీ చెప్పను. శంకరుడు దీనికి రెండు భాష్యాలు వ్రాశాడు. ఒకటి పదభాష్యము, మరొకటి వాక్యభాష్యము. ఇక, నా వ్యాఖ్యగురించి – 'నేను చిన్నప్పుడే హిమాలయాలకు వెళ్ళి తపస్సు చేసి, ధ్యానంలో దర్శించిన సత్యాలు కావు ఈ వ్యాఖ్య' అని చెప్పనవసరం లేదు. ఈ వ్యాఖ్యలో నాదంటూ ఏదీ లేదు. నేను విన్నది చదివినది కొంత నాకు తోచినది ఒకచోట చేర్చి నలుగురితో పంచుకోవలెననే కోరికే ఈ ప్రయత్నం. లోకులు కాకులు అంటారు. అవును, కాదు. కలిమి విషయంలో కాదు. చదువువిషయంలో కాకులే. నాలుగు మంచి మాటలు విన్నా చదివినా నలుగురితో పంచుకోవలెననే తపన ఉంటుంది. ఎండకు నోరెండి నీటికోసం వెదకుతున్నప్పుడు, దోసెడు నీరు కనబడితే, కాకి పదికాకులు వచ్చేదాకా అరుస్తూనే ఉంటుంది, 'ఇక్కడ నీరుంది, రండి', అని. ఇది అటువంటి అరుపే. చదివి తెలుసుకున్న నాలుగు మంచి మాటలు నలుగురితో పంచుకోవలెననే కోరిక సహజం, మైకుల్లో కాకుల్లా అరచినా, నోరు మూసుకుని ఓ మూల వ్రాసుకుంటూ కూర్చున్నా. ఈ పుస్తకం చదివాక మీకూ అరవాలనిపిస్తే అరవండి.

రచయితను అరవాలనిపిస్తే :

**సూరపరాజు రాధాకృష్ణమూర్తి**
101, Goutam Residency, 3-10-67,
Gokhalenagar, Ramanthapur,
Hyderabad - 500 013.
Phone : 65195498
e-mail : srkmoorthy@gmail.com

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | **ఉపోద్ఘాతం** | vii |
| | **శాంతిపాఠం** | 1 |
| **మంత్రం** | **ప్రథమఖండం** | |
| 1. | ప్రాణులను ప్రేరేపించు శక్తి ఏది? | 6 |
| 2. | అన్నిటినీ నియమించునది ఆత్మ | 16 |
| 3. | ఆత్మ తెలియరానిది, తెలియ చెప్పలేనిది | 22 |
| 4. | బ్రహ్మము అనుపాస్యము | 34 |
| 5. | ఈ లోకము ఉపాసించునది బ్రహ్మము కాదు | 40 |
| | **ద్వితీయ ఖండం** | |
| 1. | బ్రహ్మజ్ఞానమును గురించిన భ్రమ | 47 |
| 2. | బ్రహ్మము తెలియనది, తెలిసినది కూడా | 52 |
| 3. | తెలియనివాడు జ్ఞాని | 54 |
| 4. | ప్రతిబోధలోను బ్రహ్మానుభూతి | 58 |
| 5. | ఆత్మజ్ఞానమును పొందిన జన్మ నిజమైన జన్మ | 66 |
| | **తృతీయ ఖండం** | |
| | ఉపాసన | 74 |
| 1. | దేవతల గర్వం | 82 |
| 2. | పరమేశ్వరుడు యక్షరూపంలో ప్రత్యక్షం | 83 |
| 3–4. | అగ్నిపరీక్ష | 85 |

| | | |
|---|---|---|
| 5. | యక్ష ప్రశ్న | 87 |
| 6. | గడ్డిపోచ కథ | 88 |
| 7-10. | వాయుబలం | 90 |
| 11. | ఇంద్రుని ఎన్నిక | 92 |
| 12. | ఉమారూపంలో బ్రహ్మవిద్యావిర్భావం | 94 |
| | **చతుర్థ ఖండం** | |
| 1. | బ్రహ్మోపదేశం | 96 |
| 2. | బ్రహ్మస్పృహ | 98 |
| 3. | ఇంద్రుడు మొదటి బ్రహ్మజ్ఞాని | 100 |
| 4. | ఉపాసనా విధానం - అధి దైవతం | 102 |
| 5. | అధ్యాత్మం | 105 |
| 6. | వనభజనం | 108 |
| 7. | చిత్తశుద్ధికి సాధనాలు | 111 |
| 8. | సత్త్వశుద్ధికి సాధనాలు | 113 |
| 9. | ఫలశ్రుతి | 115 |
| | ఉపసంహారం | 117 |

**ఇహ చేదవేదీదథ సత్యమస్తి**

**న చేదిహావేదీన్మహతీ వినష్టిః ।**

(కేన. 2. 5)

(ఇక్కడ ఈ జన్మలో బ్రహ్మమును తెలుసుకున్నట్లయితే అది నిజమైన జన్మ. లేనట్లయితే గొప్ప నష్టము).

# కేనోపనిషద్

## ఉపోద్ఘాతం

### కర్మానుష్ఠానము - జ్ఞాననిష్ఠ

వేదంలోని కర్మకాండ ముగిసిన తరువాత, బ్రహ్మవిద్యను చెప్పే జ్ఞానకాండనే ఉపనిషత్తులు అంటారు. కర్మల అవసరం తీరిన తరువాత, అంటే వేదవిహితకర్మలను ఆచరించడంవలన పొందగలిగిన ఫలం - పుత్రవిత్తస్వర్గాదులు - అసత్యము అనిత్యము అని తెలిసి, సత్యము నిత్యము అయిన బ్రహ్మమును పొందవలెనని కోరిక కలిగినవానికి ఈ ఉపనిషత్తులు.

వేదవిహితకర్మలను యావజ్జీవము అనుష్ఠించేవారు రెండు విధాలు. ఎక్కువమంది అజ్ఞానంలో, కొద్దిమంది జ్ఞానంలో అనుష్ఠిస్తారు. అనుష్ఠిస్తున్న వేదకర్మల అర్థము పరమార్థము తెలియక, ఏదో ఒక కోరికతో, అంటే భార్యాపుత్రులనో సంపాదననో స్వర్గాదిలోకాలనో కోరి ఆచరించినవానికి ఆ కర్మలు అల్పఫలం ఇస్తాయి. స్వర్గాదులు అనిత్యం, కనుక అల్పం. అల్పఫలం కోరి చేసిన కర్మలు అనల్పఫలం ఎట్లా ఇస్తాయి? ఏదో కోరికతో కర్మలను ఆచరించేవారిది తిరిగి ఈ లోకానికి వచ్చే దారి. దీనినే పునరావృత్తి, ధూమమార్గము, కృష్ణగతి, దక్షిణాయనము అనికూడా అంటారు.

ఆ కర్మలనే జ్ఞానంతో, అంటే వేదవిజ్ఞానంతో, అనుష్ఠించినవారు తిరిగిరారు. వారు వెళ్ళేదారిని అపునరావృత్తి, అర్చిరాదిమార్గము, శుక్లగతి, ఉత్తరాయణము అనికూడా అంటారు. వీరు బ్రహ్మలోకంచేరి, బ్రహ్మలోకం ఉన్నంతవరకు అక్కడ ఉండి, ఆ లోకం అలోకం అయినప్పుడు, అంటే బ్రహ్మ ప్రలయమైనపుడు, ముక్తి పొందుతారు. దీనిని క్రమముక్తి అంటారు. బ్రహ్మలోకంచేరికూడా ముక్తికి యోగ్యులు కానివారుంటారు. వీరిగురించే గీత చెప్పింది 'ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావృత్తినోర్జున....' ('బ్రహ్మలోకం మొదలు లోకాలన్ని తిరిగిరావలసినవే'. గీత. 8.16.)

ఏదో కోరికతో కర్మలను ఆరంభించిన అందరూ యావజ్జీవము సకామంగానే కర్మలను అనుష్ఠించకపోవచ్చు. మధ్యలో ఎపుడో కోర్కెలు రాలిపోయి, ఆరంభించిన కర్మలను నిష్కామంగా ఈశ్వరార్పణంగా కొనసాగిస్తారు. కోరిక రాలిపోయిన తరువాత నిష్కామంగా ఆచరించే కర్మ విహితకర్మ కాదు. అది హితకర్మ.

మొదటనే కాని మధ్యలో కాని కామం హోమంలో కాలిపోయి, ముక్తి తప్ప మరిదేనినీ కోరక ఈశ్వరార్పణబుద్ధితో చేసిన కర్మలవలన సత్వశుద్ధి కలుగుతుంది. ఆత్మజ్ఞానానికి అంతవరకు ఉండిన ప్రతిబంధకం తొలగిపోతుంది. అంటే చిత్తం నిర్మలము శుద్ధము అయి జ్ఞాననిష్ఠకు అంతరంగం సిద్ధమవుతుంది. చిత్తాన్ని నిర్మలంచేసి ఆత్మజ్ఞానానికి అంతరంగాన్ని సిద్ధంచేసేదే కర్మ. తక్కినది దుష్కర్మ.

చిత్తశుద్ధి అయిన ముముక్షువుకు ఉపనిషత్తులు.

## సంన్యాసమంటే ?

'ఈ కోరిక ఫలించడానికి ఈ కర్మ చేయవలె', అని వేదం ఉపాయం చెబుతుంది. అంతేకాని కర్మలు చేయమని వేదం ఎవరినీ శాసించడం లేదు. కోర్కెలకు వశమై మనమే కర్మలను చేస్తున్నాం. అది మన కర్మ. ఏ కోర్కెలు లేనివాడు, ఏ ఫలము కోరనివాడు, ఏ కర్మలు ఎందుకు చేస్తాడు? అతనికి

చేయవలసిన కర్మలు లేవు. ఆవిధంగా సర్వైషణాసంన్యాసం చేసినవానికి, మోక్షం తప్ప మరేదీ కోరనివానికి, ఉపనిషత్తులు.

సంన్యాసమనగా భార్యాపిల్లలను వదలడమే అని మనం అర్థం చెప్పుకుంటున్నాము. సంన్యాసికే గాని, భార్యాపిల్లలున్న వాడికి జ్ఞాననిష్ఠకు, ఉపనిషద్విద్యకు, యోగ్యత లేదు అని ఆదిశంకరులు అంటున్నారు అని ఆయనపై ఆగ్రహిస్తాము. ఆగ్రహం వదలి, సంసారంలో ఉంటూ కోరికలు లేకుండా ఉండడం ఎంతకష్టమో అనుభవంలోగాని తెలియదు. కోర్కె వదలి సంసారంలో ఉండగలిగితే, శంకరుడన్నా, మరెవరన్నా, నీవు సంన్యాసివే. అలా సంన్యసించిన వారు లేకపోలేదు. యాజ్ఞవల్క్యునికి ఒకరు కాదు, ఇద్దరు భార్యలు. శంకరుడు అపారంగా గౌరవించే బ్రహ్మజ్ఞానులలో యాజ్ఞవల్క్యుడు ప్రముఖుడు. భార్యాపిల్లలనే కాదు, ఒంటిమీద గుడ్డలను చివరకు భిక్షాపాత్రనుకూడా వదలివేసి చెట్టుకింద నిదురపోయే వాడికికూడా ఆశాపాశం వదలదు అని అన్నవాడు ఆ శంకరుడే. ('అగ్రే వహ్నిః పృష్ఠే భానూ రాత్రౌ చిబుకసమర్పిత జానుః। కరతలభిక్షా తరుతలవాసః తదపి న ముఞ్చత్యాశాపాశః' – భజగోవిందస్తోత్రమ్.) భార్యాపిల్లలను వదలడమే సంన్యాస మయితే పిల్లపుట్టగానే పుట్టినబిడ్డను మురుగుకాలువలోను, తల్లిని ఏ గంగలోనో వదిలివేసినవాడు గొప్ప సంన్యాసి కావలె. కనుక సంన్యాసానికి వివాహానికి విరోధం ఉండనక్కర్లేదు. భార్యాపిల్లలున్న వాడు కోర్కెల పుట్ట. లేనివాడు మరింత పెద్ద పుట్ట. గృహంలో కోర్కెలు పిల్లిపిల్లలు. గుహలలో కోర్కెలు పెద్దపులులు. గృహంలోనైనా గుహలలోనైనా కోర్కెలు వదలడం సులభం కాదు. కనుక గార్హస్థ్యమా కాదా అన్నది కాదు ప్రశ్న. కోర్కెలు వదలి చిత్తశుద్ధి అయి అంతరంగం ఆత్మవిద్యకు ఆయత్తమై ఉన్నదా లేదా అన్నది ప్రశ్న.

సంసారంలో ఉన్నవానికి సర్వైషణాసంన్యాసం సంభవమా? సంభవమే. ఎట్లా? భార్యాపిల్లలను భగవంతుడు మనకిచ్చిన వరంగా, వారి పోషణ సంరక్షణ భగవంతుడు మనకిచ్చిన బాధ్యతగా, వారి సేవ భగవదారాధనగా ఆచరించినపుడు సంసారం బంధంకాని సంబంధం

అవుతుంది. అదే సంన్యాసం. అటువంటి సంన్యాసి, సంసారకాసారంలో తామరాకు. నీటిలో ఉంటూ నీరు అంటనివాడు. తామరాకు మీద ఎక్కి కూచోవలెనని ప్రయత్నం చేస్తుంది నీటిబొట్టు. నిలువలేక నీటిలోకి జారిపోతుంది.

అన్ని కోర్కెలను సంన్యసించి మోక్షం కోరినవాడు, ముక్తికి దారి చూపగల గురువును వెదుక్కుంటూ వెళుతాడు. గురువులేక బ్రహ్మజ్ఞానం కలగదు. జ్ఞానంలో బంధం వదలిపోతుంది. బంధం వదలడమే మోక్షం. బ్రహ్మజిజ్ఞాసతో సమీపించిన శిష్యునికి ఆచార్యునికి జరిగిన ప్రశ్నప్రతివచన రూపకథనమే ఈ కేనోపనిషత్తు. 'కేన' అంటే 'ఎవ్వనిచే' (లేక, దేనిచే) అని. ఎవనిచే ప్రేరేపింపబడి కన్ను చూస్తున్నది, చెవి వింటున్నది, ఈ సమస్త సృష్టి పనిచేయగలుగుతున్నది? సర్వమును చైతన్యంతో పూరించే ప్రత్యగాత్మ ఏది? ఇది ఈ కేనోపనిషత్తులోని విషయం.

ఓం

# కేనోపనిషద్

## శాంతిపాఠం

**ఓం ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః శ్రోత్రమథో బలమింద్రియాణి చ సర్వాణి సర్వం బ్రహ్మౌపనిషదం మాహం బ్రహ్మ నిరాకుర్యాం మా మా బ్రహ్మ నిరాకరోదనిరాకరణ మస్త్వనిరాకరణం మేఽస్తు తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి సంతు తే మయి సంతు ।**

ఓం శాంతిః శాంతిః శాంతిః

ఆప్యాయంతు – మమ – అంగాని – వాక్ – ప్రాణః – చక్షుః – శ్రోత్రం – అథో – బలం – ఇంద్రియాణి – చ – సర్వాణి – సర్వం – బ్రహ్మ – ఔపనిషదం – మా – అహం – బ్రహ్మ – నిరాకుర్యాం – మా – మా – బ్రహ్మ – నిరాకరోత్ – అనిరాకరణం – అస్తు – అనిరాకరణం – మే – అస్తు – తత్ – ఆత్మని – నిరతే – యే – ఉపనిషత్సు – ధర్మాః – తే – మయి – సంతు – తే – మయి – సంతు.

(ఆప్యాయంతు – పుష్టిచెందుగాక, దృఢమగుగాక)

*నా అంగములు దృఢమగుగాక. నా వాక్కు ప్రాణము కన్ను చెవి బలము పొందుగాక. నా సర్వేంద్రియములు శక్తిని పొందుగాక. సర్వము ఔపనిషద్బ్రహ్మము. బ్రహ్మమును నేను నిరాకరించకుందుగాక. అనిరాకరణముండుగాక. అనిరాకరణముండుగాక. ఉపనిషత్తులలోని ధర్మములు నాయందుండుగాక. నాయందుండుగాక.*

**అంగబలం**

మనోవాక్ప్రాణశ్చక్షుశ్శ్రోత్రాదులకు తమతమ పనులు చేసుకునే బలం ఎక్కడిది ఎవరిస్తున్నారు అన్న ప్రశ్నతో మొదలవుతుంది, 'కేనోపనిషత్తు'. ఆ ప్రశ్నకు సమాధానమే ఈ ఉపనిషత్తు. ఏ ఇంద్రియానికీ తన పని చేసుకోవడానికి స్వశక్తి లేదు, అన్ని ఇంద్రియాలకు స్వవ్యాపారసామర్థ్యం బ్రహ్మమే అని ఈ ఉపనిషత్తు ఉపదేశిస్తున్నది. బ్రహ్మమును పట్టుకోవడానికి ఇంద్రియాలే సరి అయిన చోటు. ఇంద్రియాలు తమ పనులు చేస్తున్నప్పుడు ఆ పనులు చేయిస్తున్న బ్రహ్మమును అనుమానించగలం. ఇంద్రియాలు బ్రహ్మజ్ఞానానికి ద్వారాలు. ఈ శాంతిపాఠం సర్వేంద్రియాలకు స్వవ్యాపార సామర్థ్యము, అంటే అంగబలం, ప్రసాదించమని ప్రార్థన.

ఉపనిషత్తులు ఆత్మబలం కదా చెబుతాయి? మరి ఇక్కడ అంగబలంకొరకు ప్రార్థన ఏమిటి? 'నాయమాత్మా బలహీనేన లభ్యః' (ముం.ఉ.3.2.4) అంటే, కండబలం లేనివానికి ఆత్మ లభ్యం కాదు, అని అర్థం కాదు కదా? కాదు, నిజమే. కాని, ఆత్మను పొందదలచినవాడు శరీరాన్ని కృశింపజేయవలెనని కూడా అర్థం కాదు. ఆరోగ్యంగా దృఢంగా లేని శరీరం ఆత్మసాధనకు సమర్థం కాదు. ధర్మసాధనకు, అంటే అర్థకామాలను ధర్మబద్ధంగా సాధించడానికి, శరీరం ఆద్యసాధనం. మోక్షానికికుడా అదే ఆద్యసాధనం. అశాశ్వతము అనర్థాలకు మూలము అయిన ఈ శరీరమే సర్వార్థసాధకం. ఆత్మాన్వేషణలో సహకరిండానికి పరమాత్మ ప్రసాదించిన వరం. కనుకనే, నా సర్వేంద్రియాలు శక్తిని పొందుగాక అని ప్రార్థన.

## సర్వము ఔపనిషద్బ్రహ్మము

సర్వేంద్రియాలకు బలంకలిగి అవి నన్ను బలవంతంగా నడిపించకూడదు. నేను నడువవలసినదారిలో నడవడానికి వాటికి బలం కావలె. కాని మనల్ని నడిపించే బలం కాకూడదు. అవి మనల్ని నడిపించ కూడదు. వాటిని మనం నడిపించగలగాలి. అందుకు ఆత్మబలం కావలె. అంగబలానికి లొంగిపోతే ఆత్మ లభ్యం కాదు. ఆత్మవల్లనే బలం. 'ఆత్మనా విందతే వీర్యం' (కేన2.4.). ఈ దేహమే నేను అనే దేహాత్మ భ్రాంతి వదిలి ఈ దేహమూ నేనే అన్న సర్వాత్మభావం కలగవలె. బ్రహ్మమెవరో కాదు, ఎక్కడో లేదు. అది నేనే, అంటే ఆత్మయే. 'ఆత్మైవేదం సర్వం'. ఉన్నదంతా ఆత్మే అయినపుడు, ఆత్మేతరమేదీ లేనపుడు, ఈ దేహమూ నేనే. సర్వము ఔపనిషద్బ్రహ్మము.

## అనిరాకరణముందుగాక

బ్రహ్మమును నేను నిరాకరించకుందునుగాక, నన్ను బ్రహ్మము నిరాకరించకుండునుగాక, అని ప్రార్థన.

ఉన్నదంతా బ్రహ్మమే, అది తప్ప అన్యమేదీ లేదు. అయినా, ఉన్న బ్రహ్మమును తెలుసుకొనలేకున్నాము. లేని జగత్తును ఉన్నదనుకుంటున్నాము. కన్ను చూడగలిగిన జగత్తు సత్యము, కంటికి చూచుశక్తినిచ్చే బ్రహ్మము మిథ్య అనుకుంటున్నాము. కంటితో చూచేదే ఉన్నదనుకుంటున్నాము. కనుక కంటితో చూడలేని బ్రహ్మము లేనట్లే. కంటితో చూచేది బ్రహ్మము, కన్ను చూడదు. చూపు లేని కన్ను, చూచే బ్రహ్మమును ఏం చూపుతుంది? కన్ను చూడలేదు. కంటికి చూపునిచ్చేది, కంటికి కన్ను (చక్షుషశ్చక్షుః. కేన.1.2.) బ్రహ్మము అని తెలియకపోవడమే బ్రహ్మమును నిరాకరించడం. సర్వేంద్రియాలను సర్వజగత్తును నడిపేవాడు బ్రహ్మము అని తెలియడమే బ్రహ్మమును తెలుసుకోవడంలో మొదటి మెట్టు. బ్రహ్మమున్నదను తెలివి కలిగితే బ్రహ్మమును తెలుసుకోవలెనన్న కోరిక, ప్రయత్నము. కనుక, అనిరాకరణం బ్రహ్మజిజ్ఞాసకు మొదలు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2645**

* * *